RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి66 పేజీలు 04 బుధవారం 20 ఆగస్టు 2025

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్డీఏ



మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒకవైపు, రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న ఎన్డీఏ కూటమి మరోవైపు ఉన్నాయని చెప్పుకొచ్చారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్న వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని ఉద్ఘాటించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పార్టీలు మద్దతుగా నిలవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గెలుపునకు చంద్రబాబు, కేసీఆర్, పవన్ కల్యాణ్, జగన్ కృషిచేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని సూచించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ సభ్యుడు, ప్రతినిధి కాదని స్పష్టం చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఏ పార్టీతో సంబంధం, అనుబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాజ్యాంగ పరిరక్షకుడిగా వ్యవహరిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని చెప్పుకొచ్చారు



## పంట నష్టపోయిన రైతులకు ఆదుకుంటాం

మన సాక్షి గొంతుక డెస్క్ వర్షాలు, వరదల వల్ల జరిగిన పంట నష్టం గురించి అధికారులతో చర్చించారు. అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ఇస్తామని ప్రకటించారు.




## కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు

మన సాక్షి గొంతుక డెస్క్ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం నియమించిన కమిషన్ ఇటీవల ఇచ్చిన నివేదిక విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టును కేసీఆర్ హైకోర్టులో సవాల్ చేశారు.కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ అంతా తప్పుల తడక అని ఆరోపిస్తూ కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఘోష్ నివేదికను సవాల్ చేస్తూ కేసీఆర్తో పాటు మాజీ మంత్రి హరీశ్రావు.. రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.




## ఈసీపై ప్రతిపక్షాల నిరసన..

మన సాక్షి గొంతుక డెస్క్ కూటమి పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘంపై పోరును తీవ్రం చేశాయి. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్ రాష్ట్రంలో “ఓటర్ అధికార్ యాత్ర” చేపట్టిన విషయం తెలిసిందే.విపక్ష ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో నిరసనకు దిగాయి. సీఈసీ జ్ఞానేష్ కుమార్, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఫొటోలు, “ఓటు చోర్”, “సైలెంట్ ఇన్విజిబుల్ రిగ్గింగ్” అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించారు.

## కాంగ్రెస్ సర్కార్ ముక్కు నేలకు రాయాలి

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వడం చేతకాదని.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కట్టే పరిస్థితి లేదని ఆరోపించారు. చివరికి ఒక చిన్న వాగుపై చెక్‌డ్యామ్‌ను కూడా కట్టలేని స్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ నేతలు.. ఇంజనీరింగ్ అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అంటూ మండిపడ్డారు. ఇక ప్రాజెక్టుల మాట దేవుడెరుగు గానీ.. చివరికి ఒక్క ఇటుక కూడా సరిగా పేర్చలేని ఈ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కు నేలకు రాసి.. మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టుపై నోరు పారేసుకోమని లెంపలేసుకోవాలని కేటీఆర్ ఎద్దేవా చేశారు.



## మోదీ అంటే భయమా! భక్తా!

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర రైతాంగానికి అవసరం మేరకు.. యూరియా సరఫరా చేయకుండా.. నిర్లక్ష్య, వివక్ష పూరిత వైఖరి ప్రదర్శిస్తోన్న మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని, మోసపూరిత వైఖరిని ఎండగడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో గొంతు కలిపి పార్లమెంట్ వేదికగా తెలంగాణ రైతుల పక్షాన నిలిచిన శ్రీమతి ప్రియాంక గాంధీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే రాష్ట్ర రైతాంగ అవసరాల మేరకు యూరియా సరఫరా చేయాలని, మేం లేఖల రూపంలో, విజ్ఞప్తుల రూపంలో పదే పదే కోరినా కేంద్రం స్పందించకపోవడం దారుణం అంటూ పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ భజనలో బిజీగా ఉన్నారని మంది పడ్డారు. మన రైతుల కోసం మోదీ సర్కారు పై వత్తిడి తెచ్చేందుకు మాతో కలిసి రావాల్సిన బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో పత్తా లేరని రాసుకొచ్చారు. అంతేకాకుండా గల్లీలో లొల్లి చేయడానికి ఉత్సాహం చూపే వాళ్లు, ఢిల్లీలో మోదీని ప్రశ్నించడానికి ఎందుకు భయపడుతున్నారు!? అంటూ ప్రశ్నించారు. మోదీ అంటే భయమా! భక్తా!? అంటూ ట్వీట్ లో పేర్కొన్నారు.



## ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగోడు



మన సాక్షి గొంతుక డెస్క్ ఇండీ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు వ్యక్తి, మాజీ జడ్జీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ఎంపిక చేసింది.సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశామని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.

## మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):తెలంగాణ రాష్ట్ర దేవాదాయ,అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా,కొండా దంపతుల ప్రియ శిష్యుడు,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మడిపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు కేరళలోని శబరిమల శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఆరాధనతో అర్చన,అభిషేకాలు ఘనంగా జరిగాయి.మంత్రి ఆరోగ్యం,ఆయురారోగ్యం,సుసంపన్నం కోసం ప్రత్యేక హెూమములు,ప్రార్థనలు నిర్వహించామని మడిపల్లి కృష్ణ గౌడ్ తెలిపారు.మంత్రి ప్రజల కోసం మరింత శ్రేయస్సు సాధించాలని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మరిన్ని సేవలు అందించాలని స్వామివారి కృప లభించాలని మిత్రులతో కలిసి ప్రార్థనలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎంపీ ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు బీసీ సంఘాల మద్దతు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 19 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం లో జనాభా లెక్కలకు అనుగుణంగా బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేంతవరకు ఆందోళనలు కొనసాగిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య స్పష్టం చేశారు. విద్యానగర్ లోని బీసీ భవన్ ఆయన మాట్లాడుతూ 42 శాతం కోటతోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. బీసీ కోట అమలు కోరుతూ ఈనెల 25వ తేదీన సత్యాగ్రహ దీక్ష చేపడతానని ప్రకటించారు. బడుగులను ఏకం చేసి రాజ్యాంగ హక్కులు సాధించడానికి చేస్తున్న ఈ దీక్షకు రాష్ట్రంలోని నలుమూలల బీసీ సంఘాల నాయకులు తరాలి రావాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెరిడేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా సుతారి రాజేందర్ జిల్లాలోని మల్లాపూర్ మండల బీసీ సంఘం అధ్యక్షులు ఎనగందుల రమేష్ కు సత్యాగ్రహ దీక్షకు మల్లాపూర్ మండల బీసీ నాయకులు అందరూ తరలిరావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సుతారి రాజేందర్ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ 50 ఏళ్ల నుంచి ఆర్ కృష్ణయ్య చేస్తున్న పోరాటాల ఫలితంగానే వేలాది హాస్టల్లో వందలాది గురుకుల పాఠశాలలు మంజూరు జరిగిందన్నారు. లక్షల మందికి స్కాలర్ షిప్ వచ్చాయని ఫీజు రీయింబర్స్ పథకం వల్ల బీసీలు ఉన్నత చదువులు చదవగలుగుతున్నారని గుర్తు చేశారు. 42వ శాతం కోట కోసం 25వ తేదీన తలపెట్టిన సత్యాగ్రహ దీక్షకు బీసీలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెరిడేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.సుతారి రాజేందర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మల్లాపూర్ మండల అధ్యక్షులు ఎనగందుల రమేష,మాజీ సర్పంచ్ లు మైదాసు శ్రీనివాస్, మామిడాల గంగాధర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు అడ్డగట్టు రాజేశం, మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్, రజక సంఘం యువ నాయకులు కలకోట రాజు, యాదవ సంఘం నాయకులు బీసు గంగారెడ్డి, బీసీ సంఘం యువ నాయకులు గాజుల రంజిత్,కామని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు కోసం
### ఇందిరా పార్క్‌లో మహా ధర్నా



మన సాక్షి గొంతుక న్యూస్/మహమ్మదాబాద్ ప్రతినిధి: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక భద్రతను కల్పించని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ (పీఆర్‌టీయూ టీఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు పీఆర్‌టీయూ టీఎస్ మహమ్మదాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1, సోమవారం నాడు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ ప్రచారం కోసం మహమ్మదాబాద్‌లోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో గోడ



పత్రికలను పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షులు బీజం భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస్ సంఘ సభ్యులు కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బీజం భీంరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక భద్రత లేకుండా పోయిందని, ఈ విధానం వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, ఓపీఎస్ పునరుద్ధరణను సాధించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.పీఆర్‌టీయూ టీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, "సీపీఎస్ అంతం, పీఆర్‌టీయూ పంతం" అని నినాదించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏం. సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు టి. రవీందర్ రెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే. పాండురంగారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలకంటప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఖాదర్, రాము, తిరుపతిరెడ్డి, పాండు, పీడీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు గీత, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతు, విష్ణు, మండల అసోసియేట్ అధ్యక్షులు బీ. నరసింహులు, మండల కార్యవర్గ సభ్యులు బసయ్య, మంజుల తదితర సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్ అధ్యక్ష కార్యదర్శులుగా చంద్రగిరి కుమారస్వామి బండి అరుణ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, ఆగస్టు 19.వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా రామకృష్ణాపూర్ లోని స్థానిక ఠాగూర్ స్టేడియం లో సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో యూనియన్ లో ఉన్న పలు సమస్యల పై చర్చించారు. యూనియన్ కార్యవర్గం సమయం పూర్తి కావడంతో నూతన కార్యవర్గాన్ని సభ్యుల ఏక అభిప్రాయం తో ఎన్నుకున్నారు.యూనియన్ అధ్యక్షులు గా చంద్రగిరి కుమారస్వామి ( సెలెక్ట్ స్టూడియో ), ప్రధాన కార్యదర్శి గా బండి అరుణ్ కుమార్ (కార్తికేయ డిజిటల్ ), కోశాధికారిగా మస్కం స్వామి (శ్రీ చక్ర స్టూడియో ) సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ఫోటోగ్రఫీ డే సందర్భంగా నూతన కమిటీ చే కేక్ కటింగ్ చేసి సభ్య లందరికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో గోక శ్రీనివాస్, ఏరావేన రవీందర్, ఎరవెల్లి శ్రీనివాస్, శీలం నాగేందర్, సతీష్, బానేష్, స్వామిగౌడ్, జి. శ్రీనివాస్, సంధాని, సుభాష్, సాయి సింగ్, శేఖర్, సాయికుమార్,సదానందం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు ఆదుకోవాలి

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//సింగరేణి మైన్స్ కార్పొరేషన్.ఒకసారి అవకాశం కల్పించాలని అధికారులను కోరుతున్నారు శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఏ ఐ ఎఫ్ టి యు) అధ్యక్షురాలు. అరుణోదయ అధ్యక్షురాలు. కా.విమలక్క ఏఐఎఫ్టియు. రాష్ట్ర కార్యదర్శి.ఎం. పోచ మల్లు.సింగరేణి కంపెనీ. చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్. హైదరాబాద్.. డిమాండ్ల . మెమోరాండం ఇవ్వడం జరిగింది 24-25-సంవత్సరపు. సింగరేణి కార్మికులు. తమ ప్రాణాలను లెక్కచేయకుండా చెమటను రక్తంగా మార్చి. సింగరేణి సంస్థను కాపాడుకోవాలని. ఈ దేశానికి వెలుగులు ఇవ్వాలని. 8 గంటలు. పనిచేస్తూ అధిక ఉత్పత్తి సాధించిన. యజమాన్యం ఇప్పటివరకు. సాధించిన ఉత్పత్తి వేయాని ప్రకటించకపోవడం.యజమాన్యం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ. ఇప్పటికైనా. సాధించిన ఉత్పత్తిని ప్రకటిస్తూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా. వచ్చినా ఉత్పత్తి ఆదాయం నుండి. 40% ఎదురుచూస్తున్న సింగరేణి కార్మికులకు ఇప్పించాలని. ఉత్పత్తిలో భాగస్వామ్యమైన కాంట్రాక్ట్ కార్మికులకు గత సంవత్సరము. ప్రభుత్వము లాభాల వాటగా. 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది 24-25-సంవత్సరం. కూడా. 10.000 రూపాయలు. ఇవ్వాలని గత విఆర్ఎస్ ఉద్యోగాలు కొనసాగించాలని. మారుపేర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సొంతింటి కల అమలు చేయాలని ఓసిపిలను రద్దుచేసి భూగర్భ గనులను నిర్మించాలని. తదితర కార్మిక సమస్యల పైన మెమోరండం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. రైతు కూలి సంఘం. ప్రధాన కార్యదర్శి. వెల్తురు సదానందం. పి డి ఎస్ యు. (వి) నాయకులు. విజయ్..పి 0 డబ్ల్యూ. స్త్రీ విముక్తి. నాయకురాలు. లావణ్య. డిస్మిస్ సంఘాల నాయకురాలు.రాజేశ్వరి. లక్ష్మి. రాజేశ్వరి. రాజు తదితరులు పాల్గొనడం జరిగింది

## బీజేపీ ఎంపీలకు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ సవాల్





మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//తెలంగాణ ఎంపీల్లో
50 శాతం ఉన్న బీజేపీ ఎంపీలు 50 శాతమైన ఎరువులు సాదించాలి.
బీజేపీ కి తెలంగాణ రైతాంగం పట్ల ప్రేమ లేదు
యూరియా కొరత పాపం బీజేపీ దే.
న్యాయంగా తెలంగాణకు కేటాయించిన ఎరువులను వెంటనే సరఫరా చేయాలి.
ఇతర రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారు.బీజేపీ విదేశంగా విధానాల డొల్లతనం వల్లే దేశంలో ఎరువుల కొరత.ఎరువుల కొరతపై వాయిదా తీర్మానం ఇచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.తెలంగాణ వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కుంటున్న ఎరువుల కొరత అంశంపై పార్లమెంట్ లో చర్చ చేపట్టాలని డిమాండ్.
ఆర్ఎఫ్ సిఎల్ విషయంలో కేంద్రం ఉదాసీనంగా ఉంది.
పెద్దపల్లి ఎంపీగా వివేక్ వెంకటస్వామి ఉన్నప్పుడు 10 వేల కోట్లు రుణమాఫీ చేసి ఆర్ ఎఫ్ సి ఎల్ కు ప్రాణం పోశారు.
మేక్ ఇన్ ఇండియా అంటూ గొప్పగా చెప్పుకునే మోడీ మేక్ ఇన్ ఇండియా ప్రాజక్టుల్లో ఒక్కటైన విజయవంతం చేసారా?



## ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ తూర్పు శంభునిపేట జంక్షన్ లో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ...మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా వరంగల్ తూర్పు అభివృద్ధి పథకంలో ముందుకు దూసుకుపోతు ప్రతి పథకం పేద గడపకు అందజేయడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రగతి పథంలో ముందు నడిపించిన కొండా సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మంతెన సునీత,గుంగోళ్ల సాంబయ్య,శృతి,యాకూబ్,వడ్లకొండ జగన్నాథం,మెలమల సత్యనారాయణ,రుక్మనాచారి,బెనర్జీ,మాదాసి రాములు,మాచర్ల సాంబయ్య,ప్రమోద్,మీశోక్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 50 కేజీల బియ్యం,ఆర్థిక సహాయం అందజేత



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాస్ యాకయ్య ఆరు రోజుల కిందట మరణించడం జరిగింది.వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మహాజన జర్నలిస్టు ఫోరం ఎంజేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు వారి కుటుంబానికి 50 కేజీ బియ్యం ఖర్చులకు 2000 రూపాయలు పర్వతగిరి సీఐ బూర రాజగోపాల్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా తమ సమయాన్ని కార్యక్రమానికి కేటాయించినందుకుగాను సిఐ బూర రాజగోపాల్ కి జిల్లా రమేష్ బాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వళ్ళందాస్.అభినయ్,వళ్ళందాస్ రాజు,అరవిందు,వళ్ళందాస్ రంగయ్య,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి: సిసిసి నస్పూర్, ఆగస్టు 19.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలో ఎక్కువగా నమోదయ్యే కేసులపై ఎస్సై ఉపేందర్ ను పూర్తి వివరాలను తెలుసుకున్నారు.రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించిన కమిషనర్ పెండింగ్ కేసులపై ఆరా తీసి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అధికారుల నుండి వివరంగా అడిగి తెలుసుకున్నారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్శనలో సీపీ తో పాటు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ (ఐపీఎస్), మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.




## ఈ అండ్ ఎం డైరెక్టర్ సత్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, ఆగస్టు 19.శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల ఉద్యోగ విరమణ చేయబోతున్న సింగరేణి ఇ అండ్ ఎం డైరెక్టర్ సత్యనారాయణ దంపతులను ఆలయ కమిటీ సబ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.... ఆలయ అభివృద్ధిలో కమిటి సబ్యులు చేసిన కృషి అభినందనీయమన్నారు. దేవాలయంతో తనుకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ విరమణ అయినప్పటికీ ఆలయ అభివృద్ధిలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జిఎం ఎం.శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణ, కుమారస్వామి, పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన సిపి

యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి: కోటపల్లి, ఆగస్టు 19. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను గత కొద్దిరోజులుగా ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల సందర్శనలో భాగంగా మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ దీపక్ కుమార్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... చెక్ పోస్ట్ లో పోలీస్ ఇబ్బందితో పాటు ఇతర శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేస్తే పట్టుకోవడం జరుగుతుందన్నారు. చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్కోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం, 24/7 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో వద్ద కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వివరించడంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.సీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చినుకు పడితే అంతే.. చిత్తడిగా మారిన రెడ్డి కాలనీ రోడ్డు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు పక్కన గల రెడ్డి కాలనీ రోడ్డు వర్షానికి బురదతో నిండి చిత్తడిగా మారింది. రోడ్డంతా గుంతలుగా ఏర్పడి బురదగా మారడంతో అపార్ట్మెంట్ వాసులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీకి వెళ్లే ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు, మహిళలకు ఇక్కట్లు తప్పడం లేదు. నిత్యావసర వస్తువులు తీసుకురావడానికి బయటకు రావాలంటే ప్రజలు



భయపడుతున్నారు. ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు కూడా నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. దీంతో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ నరకకూపంగా మారుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, నాయకులు స్పందించి, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి సమస్యను తీర్చాలని కాలనీవాసులు మొర పెట్టుకుంటున్నారు.

# పెద్ద షాపూర్ తాండాలో ప్రభుత్వ భూములపై కబ్జాలు



శంషాబాద్. మన సాక్షి గొంతుక : శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.ఇందిరమ్మ కాలనీ పేరుతో ఈ ప్రాంతం ప్రచారంలో ఉన్నప్పటికీ వాస్తవానికి ఇక్కడ ఎలాంటి ప్లాట్లు లేవని, ఖాళీగా ఉన్న భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామానికి సంబంధం లేని వ్యక్తులు వచ్చి ప్రభుత్వ భూములపై కబ్జాలు చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “ప్రజా ఆస్తిని అక్రమంగా దోచుకుంటున్న వారిపై రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు..? లేక మౌనం వహిస్తారా..?” అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ప్రజలు ప్రభుత్వ భూములను కాపాడాలని, ఈ విషయంలో అధికారులు వెంటనే స్పష్టతనిచ్చి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం



ఊర్కొండ, ఆగస్టు 19 (మన సాక్షి గొంతుక)“రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం. ఎవరూ ఆకలితో ఉండని ప్రజా ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నాం” అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు.ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. “రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, పేద కుటుంబానికి ఇది భరోసా. భవిష్యత్తుకు ఆర్థిక బలం. మా ప్రభుత్వంలో అర్హులందరికీ న్యాయం జరుగుతోంది. గత బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదు. కానీ ఇప్పుడు ప్రతి అర్హుడికి లబ్ధి చేరుతోంది” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఊర్కొండ మండలానికి 163 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, 1619 పాత కార్డుల ఆడిషన్స్ పూర్తయ్యాయని వివరించారు. అదేవిధంగా గుడియాన్‌పల్లి, మాదారం గ్రామాలకు రూ.12 లక్షలతో అంగన్వాడి భవనాలు మంజూరు చేసినట్లు తెలిపారు.“కొల్లాపూర్ సభ అనంతరం సీఎం ఊర్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయాలని ఆదేశించారు. మండలానికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తాం” అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# గోడ గడియారాలు పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ఉన్న గోడ గడియారాలు నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో జానకిపురం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ లాయర్ బాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జయరాజు,మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు,ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు,వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేగుంట లో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 19 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో భాగ్య నగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి ఈ రోజు మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, మండల ఎంఈఓ నీరజ మరియు అయిత పరంజ్యోతి గారితో కలిసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా భాగ్య నగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఫౌండేర్ మరియు మాజీ అధ్యక్షులు చందా నాగరాజు హాజరై మాట్లాడుతూ చేగుంట పాఠశాలలో ఆరో ప్లాంట్ ఏర్పాటు చేయవలసిందిగా అయిత పరంజ్యోతి గారు కోరగా ఇక్కడ ఏర్పాటు చేశామని,పాఠశాల విద్యార్థులకు మంచినీటి నీ అందించడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలో 30 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, ఐదు పాఠశాలల దత్తత తీసుకొని వాటిని అభివృద్ధి చేస్తున్నామని, ఎక్కడ ప్రభుత్వ పాఠశాలల అవసరం ఉన్న వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, చేగుంట ఎంఈఓ నీరజ పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం గురించి అడగగా అధ్యక్షులు వంశీ కృష్ణ ఆకారపు పరిగణలోకి తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీకృష్ణ ఆకారపు,సెక్రటరీ సోమా సాయినాథ్, కోశాధికారి వినీత్ కుమార్ పద్మ, మరియు మాజీ అధ్యక్షులు ఉదయ్ కృష్ణ అప్పన్న, శ్రీధర్ కల్లూరి ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్

మన సాక్షి గొంతుక:రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో లంచం కేసు బయటపడింది. భూ రికార్డుల్లో తప్పులను సవరించేందుకు, తన అమ్మమ్మకు చెందిన భూమిని నమోదు చేసేందుకు వచ్చిన వ్యక్తి వద్ద రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోట రవిలు ఏసీబీ బారిన పడ్డారు.బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టి, రూ.50 వేల లంచం తీసుకుంటుండగా వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# తిరుపతి ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేసిన బిఆర్ఎస్నాయకులు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 19చేగుంట మండల కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేగుంట మీదుగా భూంపల్లికి వెళ్తున్న క్రమంలో చిన్న శివనూరు మాజీ సర్పంచ్ కొటారి అశోక్, రైతు ఆగ్రో సేవా కేంద్రం టు వద్ద కొత్త ప్రభాకర్ రెడ్డి కి తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాదాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి అందజేశారు. కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కొటారి అశోక్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ కర్నాల్ పల్లి శివ, సీనియర్ నాయకులు,సాయికుమార్, అలం శ్రీకాంత్, మండల సోషల్ మీడియా నాయకులు యాదగిరి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యోగస్తులు కంపెనీ సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదక పెరుగుతుంది




మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, ఆగస్టు 19.సింగరేణి సంస్థ సి అండ్ఎం.డీ బలరాం ఆదేశాల అనుసారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం, కేకే 5 గని లో ఏరియ ఇన్చార్జి జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్ కమిటీ చైర్మన్, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీ.జీ.ఎం (ఎఫ్ అండ్ ఏ), ఎస్. శ్యాంసుందర్ (పర్సనల్ మేనేజర్), కె. కిరణ్ కుమార్, ఎస్.ఇ,(ఐ.ఈ.డి) , మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని ఉద్యోగులకు, కేకే 5 గని రెండవ షిఫ్ట్ లో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ, ఫైనాన్సు విషయాలను విపులంగా చర్చించారు.అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు.గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, తమ పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందని అన్నారు.బొగ్గు ఉత్పత్తిని పెంపొందించడానికి ఉత్తమ సలహాలు సూచన చేసిన వారికి బహుమతులు ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమంలో కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, గ్రూపు ఇంజనీర్ రాంప్రసాద్, గని మేనేజర్ శంభునాథ్ పాండే,సేఫ్టీ ఆఫీసర్ రమేష్, సంక్షేమ అధికారిని రవళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక

బుధవారం 20 ఆగస్టు 2025



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మదిర మున్సిపాలిటీ ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన వేల్పుల కొండయ్య మరియమ్మ దంపతుల కుమారుడు నాగేశ్వరావు జ్యోతి దంపతులకు వివాహ రిసెప్షన్ కార్యక్రమంకు శ్రీరస్తు కళ్యాణ మండపం వద్ద హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,డివిజన్ అధ్యక్షులు సామినేని రామనాథం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య,గాంధీ పదం మండల అధ్యక్షులు బోడేపూడి గోపీనాథ్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోట దేవిడ్,తాళ్లూరి రూబెన్,తాలూరి భాస్కర్,గద్దల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావి మోటర్లు చోరీ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 19 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)రైతులకు తప్పని బాధలు యూరియ బస్తాల కోసం బాధపడుతున్న గొల్లపెల్లి రైతులకు మరో భయం పట్టుకుంది వరుసగా జరుగుతున్న వ్యవసాయ మోటార్ల దొంగతనలతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయంతో బాధపడుతున్న రైతన్నలు మొన్న రాపెల్లె రోడ్డుకు గల బొల్లారం రాజలింగన్నది ఈరోజు గుంజపడుగు రోడ్డుకు గల గొల్లపల్లి అంజన్న యొక్క వ్యవసాయ మోటార్లు దొంగలు ఎత్తుకెళ్లరు దీంతో సదర్ రైతులు రేపు ఏం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనికి పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బావి మోటార్లు ఎత్తుకెళ్లిన వ్యక్తులను పట్టుకొవాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అధ్యక్షున్ని సన్మానించిన అయిత పరంజ్యోతి

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 19 చేగుంట మండల%శీ%లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరుపబడినది ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి పాల్గొని వారికి ఏమన్నా సమస్యలు ఉంటే తమతో చెప్పమని అన్నారు. ప్రభుత్వ పరంగా ఏమైనా మీకు బెనిఫిట్స్ ఉంటే తప్పక చేపిస్తానని హామీ ఇచ్చారు.అధ్యక్షుని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐత పరంజ్యోతి తో పాటు అధ్యక్షుడు నరసింహ గౌడ్, కార్యదర్శి ఆరుట్ల పోచయ్య తదితరులు పాల్గొనడం జరిగినది



## ఘనంగా 186 వ,ప్రపంచ ఫోటోగ్రఫీ పండుగ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 19 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల కేంద్రంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఫోటో వీడియో మిక్సింగ్ అసోసియేషన్.అధ్యక్షులు పొనగంటి రాజరత్నం మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ ప్రపంచంలో అతి ముఖ్యమైన వ్యక్తిగా కళా నైపుణ్యాలను ఫోటోల ద్వారా ప్రపంచానికి తెలియజేస్తూ అందర్నీ ఆహ్లాద పరుస్తారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సజ్జనపు జనార్ధన్,క్యాషియర్ బొడిగ గంగాధర్, ఉపాధ్యక్షుడు గుండె తిరుపతి. సహాయ కార్యదర్శి అల్లే ప్రవీణ్,ముఖ్య సలదారి ఎండి కాజ్మీయ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం వేడుకలు ఇబ్రహీంపట్నం మండల ఫోటోగ్రాఫ్ అధ్యక్షులు జే దాసు ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి, లూయిస్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తదనంతరం హరిత స్టూడియో ఫోటోగ్రాఫర్ కప్ప పహాడ్ గ్రామానికి చెందిన జంగిలి అరుణ్ కుమార్ అనారోగ్యంతో మరణించారు. మంచాల, ఇబ్రహీంపట్నం మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి తోటి ఫోటోగ్రాఫర్స్, 23వేల 600 వందల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని తమ ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సంజీవ, కోశాధికారి యాదగిరి, నాగేష్, మహేష్, గిరి, సురేష్, శ్రీరామ్, పెంటయ్య, లింగం, యాదగిరి ప్రవీణ్ పాల్గొన్నారు.



## ఆరెగూడెం వాసికి ఓయు డాక్టరేట్

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన పులకరం విష్ణు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరెట్ పట్టా పొందాడు.అంజయ్య -అంజమ్మ దంపతుల కుమారుడైన విష్ణుకి ప్రొఫెసర్ నర్సింగ్ రావు పర్యవేక్షణలో జియోలాజికల్,జియోఫిజికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ ఎవాల్యూయేట్ గ్రౌండ్ వాటర్ ప్రాస్పెక్ట్స్ ఇన్ అండ్ అరౌండ్ అవుటర్ రింగ్ రోడ్,గ్రేటర్ హైదరాబాద్,తెలంగాణ స్టేట్, ఇండియా అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటి డెకరేట్ అవార్డును ప్రకటించింది.ఆయన విద్యాభ్యాసం కొప్పోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించాలన్న పట్టుదలతో ఇంటర్,డిగ్రీ పూర్తిచేసి ఎమ్మెస్సి మరియు పిహెచ్డి జియాలజి డిపార్ట్మెంట్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసారు.భూగర్భశాస్త్రం మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న ఆసక్తి ప్రతిష్ఠాత్మక ఉస్మానియా యూనివర్సిటి నుండి డాక్టరేట్ పట్టాను అందుకునేలా చేసిందని ఆయన అన్నారు.అదేవిధంగా స్వతహాగా 'జియో జల్ జీవన్' అనే సంస్థను అతను స్థాపించాడు.ఈ సంస్థ ద్వార వాటర్ షెడ్ లక్షణాలు,నీటి నిర్వాహణ ప్రణాళికలు, భూగర్భజల స్థాయిలను పెంచడానికి ఆదర్శవంతమైన రీచార్జ్ ప్రణాళికలు మరియు బావులు లేదా బోరు బావులు తవ్వడానికి అనువైన ప్రదేశాలను సూచించడం అనేది ఈ సంస్థ ద్వారా చేస్తున్నట్లు ఆయన అన్నారు. డాక్టరేట్ పట్టా పొందిన విష్ణును ప్రొఫెసర్లు,మిత్రులు,గ్రామస్తులు అభినందించారు.



## నాయి బ్రాహ్మణుల సంఘం స్థలం కోసం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం నాయి బ్రాహ్మణ సంఘం స్థలం కోసం మంగళవారం నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో మంచాల మండల తహసిల్దార్ కు కలసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మంచాల మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, నాయి బ్రాహ్మణ సంఘం మంచాల అధ్యక్షులు అశ్వాల బాల్ రాజ్, గౌరవ అధ్యక్షులు ఎన్నిధుల సురేష్, ప్రధాన కార్యదర్శి అశ్వల వెంకటేష్, కోశాధికారి దేవరకొండ రమేష్, ఉపాధ్యక్షులు ఆమంచ జగన్, మండల చైర్ పర్సన్ మడుపు వెంకటేష్ ,అశ్వాల నరసింహ, సహాయ కార్యదర్శి ఆమంచ సురేష్, సలహాదారులు ఎన్ను ధూలమహేష్, అశ్వాల ముత్యాలు, అశ్వాల యాదగిరి, అశ్వల రఘు, అశ్వాల రాజు , మడుపు బాలరాజ్ అశ్వాలు శీను, ఆమంచ రాజు, అశ్వల జగన్,ఆమంచ రంజిత్, ఆమంచ రాములు, దేవరకొండ ఆంజనేయులు ,అశ్వాల బాలరాజ్, రాచకొండ సురేష్, దేవరకొండ బాలరాజ్, అశ్వల జంగయ్య, జంపాల శంకర్, దేవరకొండ నితిన్, ఆమంచ మల్లయ్య ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలె పల్లెల్లో పట్టుకొమ్మలు




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఆర్.ఎం.పి గోపి నివాసం వద్ద ఆర్.ఎం.పి సంఘం మండల అధ్యక్షులు యంగల గౌతం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా బొమ్మినేని కొండలరావు హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించడంలో ఆర్ఎంపీల పాత్ర చాలా ఉందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలోని ఆర్ఎంపీలకు వైజ్ఞానిక శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ,పీఎంపీల సేవలను మెరుగుపరచాలన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన 429జీవోలను అమలు చేసి వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసి వాళ్ళ స్థాయిలో వైద్యం అందే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న వాళ్లపైన కేసులు బనాయించడం,అరెస్టు చేయడం అనేది ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు.సంఘం మండల అధ్యక్షులు యం గౌతం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమకి ఇచ్చిన జీవోలు అమలు చేసి ఆర్ఎంపీలకు పరిధి విధించి ఆపరిధిలో వైద్యం చేసే విధంగా చేయడమే దానికి సరైన పరిష్కార మార్గమని తెలిపారు.దాడులు జరుగుతున్నాయని వైద్యవృత్తికి దూరంగా ఉండకుండా ప్రాథమిక చికిత్స అందిస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు,సంఘ సభ్యులకు అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ శ్రీనివాసు,జిల్లా సభ్యులు హాసన్,జేడీ మూర్తి,కాశిం ఎస్కే,బోనకల్ మండల కార్యదర్శి బాలు,మండల సభ్యులు కర్ణం,సుధాకర్ వివిద మండలాల నుండి వచ్చిన ఆర్.యం.పి అధ్యక్షులు,ఆర్.ఎం.పి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనరు.



## అక్రమ మదర్సా పై వెంటనే చర్యలు తీసుకోవాలి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా ను తొలగించాలని సుల్తాన్ పూర్ హిందువులకు అండగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్థానిక హిందువులతో కలిసి ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ గత సంవత్సర కాలంగా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకి కలెక్టర్ కి కమిషనర్ కి వినతి పత్రాలు అందజేసిన ఆ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని రోహింగ్యాలు మదర్సా లో నివసిస్తున్నారని స్థానికంగా ఉంటున్నటువంటి అనేకమంది హిందువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా స్థలానికి ఏసిపి జానకిరామ్ రెడ్డి చేరుకొని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాషాయ శ్రేణులు ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, వివిధ క్షేత్రాల నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ హనుమంతు

ఆగస్టు 19 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రం లో మోత్కూర్- రాయగిరి ప్రధాన రహదారిపై సైబర్ మోసాలకు గురికాకుండా,ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ హనుమంతు,అనంతరం వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి నేను పలాన వ్యక్తిని పరిచయం చేసుకొని ఆన్లైన్ మోసాలు చేస్తారు,కావున ప్రజలు అప్రమత్తతతో ఉండాలి,అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లమీదకి పంపకూడదు,ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు కోల్పోతున్నారు,తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలి, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి,మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, వాహనం అనుమతి పత్రాలు ఎల్లప్పుడూ తమ వద్దనే ఉంచుకోవాలి, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే 100 కు కాల్ చేసి సమాచారం అందివ్వాలి, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ ,వెంకన్న, సైదా,లింగ,విజయ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



# ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



తిరుమలయపాలెం మన సాక్షి గొంతుక19-08-2025 నా ఆశ వర్కర్ల సమస్య పరిష్కారం కోసం ఆశా వర్కర్స్ యూనియన్ అనుబంధం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రభుత్వ ఆసుపత్రి నందు ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ వసుంధర గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అనంతరం ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ వశపంగు వీరన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే బిల్లు ఇవ్వకుండా ఆశా వర్కర్ల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఆశ వర్కర్ల పనితీరును మెచ్చుకుంటూనే వారికి ఇచ్చిన వాగ్దానాల అమలుపరచటంలో కుచ్చుటోపి పెడుతుందని ఇది సరైన పద్ధతి కాదని దీనికి నిరసనగా ఆశ వర్కర్లందరూ రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలకు సిద్ధమవుతున్నారు ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రి సుబ్లేడ్ వద్ద ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు 25వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుంది. మరియు సెప్టెంబర్ 1 వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆశ వర్కర్లకు వేతనాలు ఇవ్వలేదని దీనివలన ఆశలు పనిచేయలేక కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని బాధపడుతున్నారని ఈ విషయాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చిన వాగ్దానాల మేరకు 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం కేటాయించాలని ఆశ వర్కర్ మరణిస్తే 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం ఏకకాలంలో చెల్లించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆశ వర్కర్లు భారీ ఎత్తున పోరాటాలు నిర్వహించి తమ హక్కులు సాధించుకోవడంలో వెనకాడబోమని ఈ సందర్భంగా ఆశా వర్కర్లందరూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మోటమర్రి నాగేంద్ర కూరపాటి లత తిమ్మిడి సైదమ్మ ఏ అరుణ దోమల సత్యవతి లక్ష్మి అరుణ బి లీల పూలమ్మ స్వాతి పుష్పలత ఉమా లావణ్య సుకన్య సుజాత తదితరులు పాల్గొని జయప్రదం చేశారు



## మృతుడి కుటుంబానికి
# కె హెచ్ ఆర్ ఆర్థిక సహాయం

ఆగస్టు 19 మన సాక్షి గొంతుకఆత్మకూరు (యం)మండలం కొరటికల్ గ్రామానికి చెందిన కట్టెకోల ప్రభాకర్ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది,వారి కుటుంబాన్ని కొరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు,మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి గౌడ్,మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి గోపాల్, సీనియర్ నాయకులు జోగు స్వామి, కుమ్మరి కుంట్ల యాదయ్య, కోల నరేష్, బొంత విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు,

# 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగానిర్వహించారు



ఆగస్టు 19 మన సాక్షి గొంతుకఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు యాస సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని,కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి ఎలాగందుల మహేష్,జిల్లా సలహాదారులు గజరాజు కాశినాథ్,జిల్లా కార్యవర్గ సభ్యులు కట్టేకోల రమేష్,మండల గౌరవ అధ్యక్షులు ఉగ్గే నరేష్,కార్యవర్గ సభ్యులు రంగ పరుశరాములు, వంగరి మహా ఋషి,కొండపల్లి సాంబా,నాగుల నరేష్,నాగరాజు,చిత్రాల అనిల్ గౌడ్,ఎస్ కె ముస్తఫా,వేముల నవీన్, చెరుకు శివాజీ కోల సాయి అఖిల్,కట్టెకోల ప్రవీణ్, ఎలిమినేటి శ్రీకాంత్, ప్రమోద్, సాయి తదితరులు పాల్గొన్నారు,

# మధుర జ్ఞాపకం వేయి మాటలు చెప్పలేని భావన ఫోటో



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, ఆగస్టు 19.మంచిర్యాల జిల్లాలో 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు అప్పసు రామన్న ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.... మాటల్లో చెప్పలేని మధుర జ్ఞాపకం వేయి మాటలు చెప్పలేని భావన ఫోటో మాత్రమే చెప్తుందని, మన మధుర జ్ఞాపకాలని తదితరులకు అందిస్తుందని, నిత్యజీవితంలో సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యం ఫోటోనని అన్నారు. 50 సంవత్సరాల నిండిన ప్రతి ఫోటోగ్రాఫర్ కు ఆసరా పెన్షన్ ఇవ్వాలని , అదేవిధంగా ఫోటో స్టూడియో కు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కర శ్రీనివాస్, మంచాల టౌన్ అధ్యక్షులు అసంపెల్లి రాజబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సత్యనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి దేవి రవీందర్, మాజీ కోశాధికారి సిపతి రవి, విజయ డిజి ప్రెస్ శ్రీనివాస్ , విశ్వ ల్యాబ్ విజయ్ , పూజ ల్యాబ్ తిరుమల రెడ్డి సీనియర్ ఫోటోగ్రాఫర్ సోమ బాలాజీ, అంగారి మల్లికార్జున్, కల్లేటి రాజు, యం కె రాము, రమణయ్య ఎస్ ఎన్ లచ్చన్న , ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# ఆకులమైలారం మాలగూడ ముద్దుబిడ్డఉపరాష్ట్రపతిఅభ్యర్థిగా.....!



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఆకుల మైలారం గ్రామపంచాయతీ పరిధి మాలగూడ గ్రామానికి చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి,... ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఉపరాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని అధికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీడియాకు వెల్లడించారు జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం అని తెలియజేశారు

## ఆశా వర్కర్ల వేతనాలపై ఉద్యోగ భద్రత
# సమస్యలు పరిష్కరించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి వారి సమస్యలపై ఆసుపత్రి అధికారులకు వినతి పత్రం అందజేసిన సిఐటియు నాయకులు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి. ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలి. ఫిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్ధిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము.సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు రాస్తారోకోలు చేసేమని అన్నారు. ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళన, పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ యాచారం మండల నాయకురాలు శోభ రాణి, సుశీల ,నరసమ్మ ,లలిత, స్వాతి, పద్మ ,ఎల్లమ్మ, బాలామణి, సైదమ్మ, నాగమణి ,లక్ష్మి ,గరిష, రమాదేవి ,గోవిందమ్మ, లలిత ,అస్మదవేగం, వైదేవి, అలవేలు, నరసమ్మ, బాలమ్మ ,పద్మ, మంజుల, రమాదేవి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ పారిశుద్ధ సాయ పర్యవేక్షణ తకిని సహా య
# పర్యవేక్షణలో నాయిని వెంకటస్వామి

మన సాక్షి గొంతుక గోదావరిఖని మంగళవారం.ఉదయం రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి గారు వివిధ జోన్లలో ఆకస్మిక తనిఖీ చేశారు జోన్లోని కార్మికుల హాజరు పట్టిని పరిశీలించి వారికి వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల కాలువలు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు కాలువలను మరియు చెత్త ప్ర దే శాలను శుభ్రపరుస్తూ లోతట్టు ప్రాంతాలలో మరియు ఇండ్లలోనికి నీళ్లు రాకుండా తగిన ఏర్పాటు చేయాలని మరియు వర్షాకాలంలో కార్మికులు గైర్హాజర్ కావద్దని ఆదేశించారు మరియు నీటి నిల్వ ప్రదేశాలను గుర్తించి వాటిలో ఆయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలని వివరించారు ఈ తనిఖీ లా లోని జోన్ పారిశుద్ధ్య సహాయ పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ బండారి రవి మహమ్మద్ యూసుఫ్ సుగుణాకర్ రెడ్డి పాల్గొన్నారు

## మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా అర్చన,అభిషేకం చేయించడం జరిగింది



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ తూర్పు కొత్తవాడ 23వ డివిజన్ లో శ్రీ భక్త మార్కండేయ స్వామి గుడిలో అటవీ,దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు సందర్భంగా మార్కండేయ స్వామి సన్నిధిలో అర్చన,అభిషేకం చేసిన చిప్ప వెంకటేశ్వర్లు నేత 23 వ డివిజన్ కాంటెస్ట్ డ్ కార్పొరేటర్,టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 23 వ డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్,12 వ డివిజన్ అధ్యక్షులు బాసాని కరుణాకర్,బొల్లు సతీష్,నంబి మురళి,దేవర రాము,మామిడాల నరేష్,దాసరి రాజశేఖర్,ఈగ శ్రీధర్,ఆడెపు రాహుల్,దొంతుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శంకర్‌పల్లికి రానున్న తెలంగాణ రాష్ట్ర మహిళా
# అధ్యక్షురాలు సునీతారావు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)నేడు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా శంకర్‌పల్లికి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు రానున్నారని జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ తెలిపారు. ఆరోగ్య సంకల్ప కార్యక్రమం జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో జరగనున్నదని, విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్లను అందజేయనున్నారని పేర్కొన్నారు. మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని శ్రీజ్యోతిభీమ్ భరత్ కోరారు.

## కొమ్మోని బాయి గ్రామానికి
# బీటీ రోడ్డు వేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి అనుబంధ గ్రామమైన కొమ్మోని బాయి (బర్ల శివయ్య నగర్ )గ్రామానికి బీటీ రోడ్ వేయాలని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ముందు ధర్నా చేసిన సిపిఎం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామనికి ఉన్నా మట్టి రోడ్ బురదగా మారి ప్రజలు, రైతులు, విద్యార్థులు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం పై ఆ గ్రామాన్ని సందర్శించడం తెలిసిన విషయమే. వర్షాలు పడుతూనే ఉన్నాయి, బురద ఇంకా ఎక్కువై%శీ%ది 2రోజులైనా అధికారులు పట్టించుకొక పోవడం వలన మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి గ్రామ పంచాయితీ ముందు 2 గంటల పాటు ధర్నా చేయడం చేశారు. స్పందించిన గ్రామ స్పెషల్ ఆపిసర్ గ్రామంచాయితీ డి ఈ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి ప్రస్తుతం బురద లేకుండా వెంటనే రేపటి వరకు మొరం పోయిస్తానని చెప్పారు. మొగుళ్ళ వంపు గ్రామం నుండి కొమ్మోనిబాయి గ్రామం మీదుగా బొల్లి గుట్ట తండ వరకు ఉన్నా రోడ్ 3కిలో మీటర్లు ఉంటుంది. .స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిధులు మంజూరు చేసి బీటి రోడ్ వేయాలని సిపిఎం పార్టీ నాయకులు గ్రామస్తులు కోరారు. పెన్షన్లు,రేషన్ బియ్యం కోసం వృద్ధులు, వికలాంగులు మూడు కిలోమీటర్లు రావాలంటే ఇబ్బంది పడుతున్నారు. పెన్షన్, రేషన్ బియ్యం గ్రామానికి వచ్చే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం జంగయ్య ,గ్రామస్తులు శ్రీరాములు, సత్యం, శ్రీశైలం ,సత్యనారాయణ, శ్రీశైలం ,జంగయ్య ,పెద్దులు, ఐలయ్య ,యాదగిరి , శాంతి, హైమావతి , మంజుల ,లీలమ్మ , పద్మమ్మ ,సుశీల ,పార్వతమ్మ ,అలివేలు ,మంజుల ,జయమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
బుధవారం 20 ఆగస్టు 2025



## యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం బాచుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఎగిరి శెట్టి, నరేష్, జన్మదిన సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిసి దీవెనలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాలువాతో సత్కరించి, స్వీట్లు అందజేస్తూ నరేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మీ షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 20: కోరుట్లపట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ మరియు కోరుట్ల మండలానికి చెందిన డెబ్బై ఐదు మందికి (75,08,700/- ) డెబ్బై ఐదు లక్షల ఎనిమిది వేల ఏడువందల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందించారు .ఇట్టి కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,మాదాపూర్ మాజీ సర్పంచ్ దారిషెట్టి రాజేష్, కల్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ వనతడపుల అంజయ్య,నాయకులు నత్తి రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణజన్మాష్టమి పరమాత్మకి పూజలు

తిరుమలాయపాలెం ఆగస్టు 17 మన సాక్షి గొంతుక మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఆదివారం జరగబోయే శ్రీ కృష్ణ పరమాత్మ పల్లకి ఊరేగింపు సేవలో గ్రామస్థులు స్వామి వారికి కాయ కర్పూరం సమర్పించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకను ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో, శనివారం నాడు నిర్వహించారు త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తిశతాధిక గ్రంథకర్త ఇందు జ్ఞాన ధర్మప్రదాత సంచలనాత్మక రచయిత త్రైతసిద్ధాంత అధికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల వారి దివ్యమైన ఆశీస్సులతో శనివారం రోజున ఉదయం కృష్ణాష్టమికి సంబంధించిన పూజా కార్యక్రమం చేశారు అనంతరం వారు రేపు అనగా ఆదివారం రోజు ఊరేగింపు పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ అధ్యక్షులు సత్యం విజయ ఉపాధ్యక్షులు ఉమేష్ చందర్ సీపీఎం మండల నాయకులు కాంపాటి బాబురావు దంపతులకు నిర్వాహకులు చెన్న సుజాత,సాయి,దీక్షిత్ కమిటీ సభ్యులు.శ్రీనివాస్,మమత,కవితా,భవాని కల్పన.విజిత,శారద,వాణి,దివ్య,అలేఖ్య,పల్లవి,హర్షిత, వినురాధ, ఉదయశ్రీ భరత్ కుమార్,సూర్యతేజ,అఖిల్, అశ్విత్,ఆరోన్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఖమ్మం కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి సిఐటియు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ పిలుపునిచ్చారు.మధిర పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని 25వ తారీకున కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మధిర ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని,పిఎఫ్,ఈసీఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని,పని భారం తగ్గించాలని తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

# యూరియా కోసం అర కిలోమీటర్ వరకు రైతులు క్యూ లైన్





చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 19 మెదక్ జిల్లా చేగుంట మండల మక్కరాజ్ పేట రోడ్ లో గల శ్రీ ఆంజనేయ రైతు సేవ కేంద్రం వద్ద,రైతులు, యూరియా కోసం అర కిలోమీటర్ వరకు అంబేద్కర్ విగ్రహం దగ్గర రైతులు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు, పట్టుకొని వర్షంలోనే క్యూలో నిలబడ్డరు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రైతు సేవ కేంద్రానికి, రైతులతో చేరుకొని , వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, తక్షణమే అధికారు లతో మాట్లాడి యూరియా సమస్యలు తీర్చాలని అన్నారు,అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీవ్రమైన యూరియా కొరత ఏర్పడిందని, యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని, రైతులతో ప్రభుత్వాన్ని నిలదీసిన పట్టించుకోవడం లేదన్నారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ అశోక్,మాజీ ఎంపీటీసీ లక్ష్మి డాక్టర్ రమేష్, ఊరడి యాదగిరి, బాలశెట్టి శివ,ఆలం శ్రీకాంత్, సాయి, బిఅర్ఎస్ యువ నాయకులు ఆనంద్ గౌడ్, శ్రీను, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రామగుండంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించిన- ఫోటోగ్రాఫర్స్ యూనియన్ కుటుంబ సభ్యులు





మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణంలోని స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను రామగుండం ,ఎన్టీపీసీ, ఎఫ్సిఐ, అంతర్గాం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి అడ్వకేట్, రామగుండం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామగుండం సంధ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాకురే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ సుధామల్ల రవి వారి సతీమణి మమత లను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువు సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం అతిథులు అడ్వకేట్, సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ లను శాలువలతో సన్మానించి షీల్డు అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి నవీన్, ఉపాధ్యక్షులు సుందిళ్ల రాకేష్, ప్రధాన కార్యదర్శి కావలి నరేష్, కోశాధికారి బుర్ర వినయ్ సాగర్, జాయింట్ సెక్రెటరీ దెబ్బెట రవి, ఆర్గనైజర్ సెక్రటరీ మామిడి సాయిచరణ్, ఆర్గనైజర్ అండ్ రిపోర్టర్ కందుగుల కుమార్, ఆర్గనైజర్ జూలపల్లి శ్రీకాంత్, అసోసియేషన్ సలహాదారులు బండారి ప్రవీణ్ కుమార్, సుధా మల్ల రవి, హర్షణ పల్లి రాజు, కంది నాగరాజు ,సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కెడం శంకర్, మొదుం పల్లి రామస్వామి, గొల్లపల్లి రామలింగం, గుమ్మల నవీన్ కుమార్, మాడిశెట్టి సంతోష్ కుమార్, కొత్తూరీ రామస్వామి, ఆరుముల్ల కనకపాల్, ఆవుల విజయ్ పాల్, సామల శ్రీనివాస్, గ్రీన్ కుమార్, గోశిక శ్యామ్, ఎండి బాబా, మహమ్మద్ అబ్దుల్ మెహరాజ్ ఉద్దీన్ ,బొమ్మ మహేష్, బాదావత్ వేణు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్య కుసుమానికి కందాల ఆర్థిక సహాయం....!



తిరుమలాయపాలెం ఆగష్టు 19 మన సాక్షి గొంతుకతిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన నిరుపేద గొర్రెల కాపరి కూతురైన వీరబోయిన వెంకన్న కూతురు త్రివేణి ఇంటర్మీడియట్ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థ (%వీజ్రీూదీజఔ=%) టేకులపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చదివి 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచింది. తనకు డాక్టర్ కావాలన్న కోరిక ఉన్న ఆర్థిక ఇబ్బందులు సరైన ప్రోత్సాహం లేక ఇంటి వద్ద ఉండగా. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ బాణాల వెంకటరెడ్డి లు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు బాలికను సన్మానించి మంచిగా చదువుకునే వారు డబ్బు లేకుండా చదువు ఆగిపోవద్దని ఆమె డాక్టర్ కావాలనే కలను నిజం చేయాలని హైదరాబాద్ లోని ప్రముఖ కోచింగ్ సెంటర్ శ్రీ చైతన్య లో మాట్లాడి ఆమె నిట్ లాంగ్ టర్మ్ కోచింగ్ అయ్యే ఖర్చు సగం బరిస్తానని హామీ ఇచ్చారు. త్రివేణిని బాగా చదువుకొని డాక్టర్ సీటు సాధించాలని అలాగే పది మందికి సేవ చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వీరబోయిన వెంకన్న కందాళ ఉపేందర్ రెడ్డి కి గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మకు చీరల విశేషాలంకరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: పట్టణంలోని స్థానిక బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శ్రావణమాసం ప్రతి మంగళవారం అమ్మవారు భిన్న రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనమిస్తున్నారు.మంగళవారం అమ్మవారికి 61 రకాల చీరలతో విశేషాలంకరణ చేశారు.శ్రావణమాసంలో అమ్మవారిని చీరలతో అలంకరించడం సాంప్రదాయమైన ఆధ్యాత్మిక ఆచారం.ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.దీపకాంతుల మధ్య దివ్యంగా వెలిగిన అమ్మవారిని దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై మంగళహారతులు సమర్పించారు.



కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ హైదరాబాద్ వారి

# ఆధ్వర్యంలో పొలంబడి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండలం చౌదర్ పల్లి గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సమన్వయంతో కూరగాయల సాగు చేసే రైతుల 2వ పొలం బడి కార్యక్రమం నిర్వహించారు.అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ బసవన్నప్ప పర్యవేక్షణ లో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం జరిగింది. ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి, మండల వ్యవసాయ అధికారి రైతులకు కూరగాయల పంటలలో సమగ్ర సస్య రక్షణ అవసరం గురించి, లింగకర్షక బుట్టల, మిత్ర పురుగులు ఉపయోగం సస్య సంరక్షణ లో దాని ప్రాముఖ్యత, పురుగుల వివిధ దశల గురించి, శత్రు పురుగుల గురించి వివరించారు. అదేవిధంగా రైతులకు ఎరువుల అవసరానికి అనుగుణంగా వాడుతూ, అవసరమైన నూతన సాంకేతిక పద్ధతులైనా నీటిలో కరిగే ఎరువులైన నానో యూరియా, 19బి19బి19 ఎరువులను పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏఈఓ రవినాథ్, సురేష్ డి హెచ్ ఎస్ ఓ, రుక్మిణి హెచ్ ఇ ఓ, రాధ , రైతులు పాల్గొన్నారు.




# వంతెనల కోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తాము

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:గానుగుపహాడ్ చీటకోడూర్ బ్రిడ్జిలు నిర్మించాలని సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు మంగళవారం20 వ రోజు కు చేరుకున్న సందర్భంగా బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం,అధికారులు పట్టించుకోవడం లేదు అని ప్రజల ప్రాణాలు పోతే నే బ్రిడ్జి ల నిర్మాణం చేస్తారా అని అన్నారు.గానుగుపహాడ్ వంతెన పనులు మధ్యలో ఆపిన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెడతారా లేక బిల్లు చెల్లిస్తారా అని అన్నారు.అవసరమైతే చర్యలు తీసుకోవాలని హై కోర్టు తలుపు తట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నాము అని అన్నారు.నిరాహారదీక్షలో రామచంద్ర గూడెం సర్పంచ్ పయ్యావుల కుమార్,పయ్యావుల శ్రీశైలం,మేకల శ్రీను,పయ్యావుల రవి తదితరులు పాల్గొన్నారు.

రాజవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంగన్వాడి

# కేంద్రంలో కరెంటు సదుపాయాలు చేసిన ఎడవెల్లి వల్లభ రెడ్డి



మనస్సాక్షి ప్రతినిధి తిరుమల సాగర్ మామిడి ఏడుకొండలు తిరుమలగిరి మండలం రాజవరం గ్రామంలో ఎస్సీ కాలనీ లో ఉన్నటువంటి అంగడి వాన్ని కేంద్రంలో కరెంటు లేక చిన్నారులు సిబ్బందులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు అది గమనించినటువంటి ఎడవెల్లి వల్లభ రెడ్డి ఆ అంగన్వాడి కేంద్రంలో కరెంటు సదుపాయం చేస్తానని మాట ఇచ్చాడు కాలనీలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రంలో కరెంటు సదుపాయాలు చేయడం జరిగింది ఇన్ని రోజులు ఇబ్బంది పడిన చిన్నారులకు సిబ్బందికి కరెంటు సౌకర్యాన్ని ఇచ్చి తన ఉదారతను చాటుకున్నాడు చాటుకోడమే కాక ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎడవెల్లి వల్లపు రెడ్డి తను చేసిన సహాయం గాను ఆ కాలని లో ఉన్నటువంటి వారు తనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు మాటని నిల పెట్టుకున్న ఎడవల్లి వల్లభ రెడ్డి

## శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మెట్లను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 19 : కోరుట్ల పట్టణం లోని 19 వార్డులో అకాల వర్షాలకు కూలిపోయిన ఇండ్లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తో కలిసి మంగళవారం సందర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే తక్షణ సహాయాన్ని అందజేసేలా కృషి చేస్తానని,ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని కుటుంబానికి భరోస ఇచ్చారు.పట్టణం లోని 2 వార్డ్ హాజీపుర లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం లో శిథిలావస్థలో ఉన్న పాఠశాల యొక్క భవన మెట్లను పరిశీలించారు.కోరుట్ల మున్సిపల్ కమిషనర్ నీ తక్షణమే చర్యలు తీసుకొని శిథిలావస్థలో ఉన్న పాఠశాల యొక్క మెట్లను తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్19 వార్డ్ మాజీ కౌన్సిలర్ నయీం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,2 వ వార్డ్ ఇంచార్జి ముజ్జు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వసీం,అయ్యుబ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లాఆధ్వర్యంలో

## స్వర్ణగిరిలో సుహాసిని పూజ కుంకుమార్చనకు బయలు దేరిన మహిళలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శారదఆధ్వర్యంలో భువనగిరి సమీపంలోని స్వర్ణగిరిలో సుహాసిని పూజ కుంకుమార్చనలు తదితర కార్యక్రమాలు మంగళవారం దాదాపు 300 మంది మహిళలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంకు ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆదేశానుసారం ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాద%శీ%శెట్టి వరూధిని ఆధ్వర్యంలో జిల్లా నుండి 15 మంది మహిళలు పూజా కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ,రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్,రఘునాథపల్లి మండల అధ్యక్షులు తుమ్మలపల్లి సోమేశ్వర్,జఫర్గడ్ మండల అధ్యక్షులు అంచురి యుగేందర్ దొడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మరకత శివాలయంలో సంగారెడ్డి జిల్లా గ్రామీణ

# అభివృద్ధి అధికారి జ్యోతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీరాముడు ప్రతిష్ఠించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సంగారెడ్డి జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి జ్యోతి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మరకత శివాలయంలో పూజలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆలయ నిర్వాహకులు ఆమెను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, ప్రధాన అర్చకులు సాయిశివ, కమిటీ సభ్యులు హనుమంతు, ప్రమోద్, వీరేశం ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవదాయ పర్యావరణ శాఖ

# మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ తూర్పు 41వ డివిజన్లో మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా శంభునిపేట జంక్షన్ లో కేక్ కటింగ్ మరియు పండ్లు స్వీట్ పంపిణీ జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ పాల్గొని కేక్ కట్,అరటి పండ్లు వృద్ధులకు,మహిళలకు,పిల్లలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మంతెన సునీత,కొండా దంపతుల వీరాభిమాని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్,మహిళా అధ్యక్షురాలు శృతి,మంద ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 19 : కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మెట్ పల్లి మరియు కోరుట్ల మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ%శీ%లో రోడ్లు మరియు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూసుకోవాలని కోరారు.అయిలపూర్ రోడ్డు పూర్తిగా పాడయిందని రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని , మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని కొన్ని చోట్ల నీరు సరిగ్గా రావట్లేదని , అమృత్ సర్ పనులు ఎక్కడి వరకు వచ్చాయని త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. అలాగే రానున్న వినాయకచవితి సందర్భంగా పట్టణాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని తెలిపారు.ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ , మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ , ఎలక్ట్రిసిటీ డీఈ మధుసూదన్ గ, ఏ.డి లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మహేశ్వరం రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయి... నాగుల సత్యనారాయణ



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు19: )రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) వద్ద యూరియా బస్తాలు అందుబాటులో లేవని రైతులు ఆందోళన చేపట్టారు.ఈ నేపథ్యంలో పిఎసిఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ,మహేశ్వరం పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మరియు అధికారులతో మాట్లాడి రైతులకు సరిపడా యూరియా బస్తాలు తెప్పించారు.నాగుల సత్యనారాయణ మాట్లాడుతూ:- మహేశ్వరం మండల రైతులు మాత్రమే ఇక్కడ బస్తాలు పొందాలని,ఇతర మండల రైతులు రావడం వల్ల ఇబ్బందులు కలుగుతాయని స్పష్టం చేశారు.ప్రస్తుతం సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని,ప్రతి ఎకరానికి మూడు సంచుల చొప్పున పంపిణీ జరుగుతుందని తెలిపారు.యూరియా బస్తాలు లేవన్న పుకార్లను నమ్మవద్దని రైతులకు సూచించారు.కావలసిన రైతులు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు.





## జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల వాసి కి సామాజిక సేవా విభాగంలో డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు ప్రదానం:

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 19 మన సాక్షి గొంతుక ప్రతినిధి/. (గంగాధర మధుసూదన్)మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు మెట్టు దాస్ స్వేరో కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డును మెక్సికో లోని టొలాస అమెరికా యూనివర్సిటీ వారు దాస్ సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ అవార్డును మహారాష్ట్ర లోని సోలాపూర్ లో ప్రధానం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ని పేద ప్రజలకు , విద్యార్థులకు విద్యా,ఆరోగ్యం ,ఆర్థికం అనే అంశాలపై సామాజిక సేవలు అందించినందుకు మెట్టు దాస్ సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. మహారాష్ట్ర లోని సోలాపూర్ లో టోలాస మెక్సికో యూనివర్సిటీ ప్రొఫెసర్ కట్ట బొమ్మన, జాన్ మాస్టర్, సోనియా, ఇనర్నేషనల్ మలేషియా ఫౌండర్ డాక్టర్ కే ఏ జనార్ధన్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. తనకు అవార్డు కోసం కృషి చేసిన తెలంగాణ కో ఆర్డినేటర్ డా:కాయితిశంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు , మేడిపల్లి మాల సంఘం నాయకులు మరియు అవార్డు గ్రహీతలు మాసుం అలీ, కొత్తపల్లి రాజేశ్వర్, అంగడి ఆనంద్ పాల్గొని మెట్టు దాస్ ను అభినందించారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక రోడ్లపైనే పారుతున్న

# డ్రైనేజినీరు మాతంగి కాలనీ



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//మున్సిపల్ కార్పొరేషన్.డెంగ్యూ లాంటి విష జ్వరాలు బారిన పడుతున్న కాలనీవాసులు నియోజకవర్గం లోని ఎన్టిపిసి ప్రభావిత ప్రాంతమైన మాతంగి కాలనీ, అటు. ఆర్ ఎఫ్ సి ఎల్ .నుండి ,ఇటు ఎన్టిపిసి నుండి వెలువడే దుమ్ము ధూళి తో అష్ట కష్టాలు పడుతున్నారు, ఆరోగ్యాలు చెడిపోయి, కిడ్నీలు చెడిపోయి, క్యాన్సర్ బారిన పడుతూ, దిక్కుతోచని స్థితిలో జీవనాన్ని వెల్లదీస్తున్నారు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయింది,

# సతీష్ అన్న అంటే అందరికీ ధైర్యమే...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సుమారు మూడు సంవత్సరాల క్రితం సీఎం రిలీఫ్ ఫండ్ కింద పిట్టల మహేశ్వరి కరుణాకర్ అప్లై చేసుకున్న ఫైల్ మంజూరు కాకుండా ప్రభుత్వం మారడంతో డబ్బులు రాకుండా ఈ నిరుపేద కుటుంబానికి ఇబ్బందులకు గురయ్యారని గోపాల్ నగర్ మాజీ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్ సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించి ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్రెడ్డి కి సమాచారం తెలియజేసి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేవిధంగా కృషిచేసి, ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఇక డబ్బులు రావుఅనిబాధపడుతున్న సమయంలో మాజీ సర్పంచ్ మధు ప్రసాద్ , గంగం సతీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక లక్ష,28 వేల రూపాయలు మంజూరు చేయించినందుకు వారికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రపు రమేష్, వద్ది వెంకటయ్య, పేరబోయిన పరశురాములు, బొమ్మన నర్సింలు, జనార్దన్ శ్రీకాంత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.